'మృగశిర' సందడి

చేపలు కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారులు

మేళ్లచెర్వు, జూన్ 8: రోహిణి కార్తె ముగిసి 'మృగశిర' మొదలైంది. ఈ కార్తె ప్రారంభం రోజున శాకాహారులు ఇంగువతో తీసుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. ఈ ఇంగువ ఆయాసం, ఆస్తమా, ఉబ్బసం వ్యాధుల నివారణకు ఔషధంగా పనిచేస్తుంది. ఈ నేపథ్యం లోనే మండల కేంద్రంలోని చేపల విక్రయ కేంద్రాల్లో చేపల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి కనబర్చారు. దీంతో ఆదివారం ఆ ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.

భరోసా సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం

ప్రజలకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్యులు

సూర్యాపేటటౌన్, జూన్ 8: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ హెచ్‌ఆర్ అడ్మిన్ సీనియర్ మేనేజర్ బి.వెంకటరమణ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని భరోసా సెంటర్‌లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. డయాబెటీస్, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక పరీక్షలతో పాటు జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్టు, ఆర్థోపెడిక్ వైద్యులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అడ్మిన్ మేనేజర్ సైదులు, క్యాషన్ మేనేజర్ రాంబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

ఎస్ఐ ప్రవీణ్

మునగాల, జూన్ 8: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ తీసుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగంతో యువత చెడిపోతున్నదని అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అని, ప్రజలు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్, మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఘనంగా కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

చిలుకూరు, జూన్ 8: మండల కేంద్రంలోని చిలుకూరులో నూతన కంఠమహేశ్వరస్వామి, సురమాంబ దేవి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు బోనాలతో తరలివచ్చి స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో దేవాలయాలు నిర్మించడం మన సంస్కృతికి నిదర్శనమన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలి

- మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్

అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్

సూర్యాపేటటౌన్, జూన్ 8: పట్టణంలోని దుకాణాలకు వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 7వ వార్డులో వంద రోజుల ప్రణాళికలో భాగంగా వార్డు ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మురుగు కాల్వలు, రోడ్లపై చెత్తను పడేయకుండా ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్‌కు అందించాలన్నారు. అలాగే వీధి కుక్కలపై జాగ్రత్తలు వహించాలని, పెంపుడు కుక్కలకు టీకాలు వేయించి మెడకు బెల్టులు ఉంచాలన్నారు. ఈ మేరకు వార్డుకు నీటిని సరఫరా చేసే పైపు లైన్ క్లోరినేషన్ చేశారు. అనంతరం నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాలు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ శివప్రసాద్, సయ్యద్ సమ్మీ, టీఎంసీ శ్వేత, గుండు నాగరాజు, జవాన్ శ్రవణ్, మెప్మా, పారిశుధ్య, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

వివేక్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై హర్షం

సన్మానిస్తున్న మాలమహానాడు నాయకులు

సూర్యాపేటటౌన్, జూన్ 8: చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వడంపై మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తలమల్ల హసేన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మాలమహానాడు ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతిరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య, మంచాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి

పెన్‌పహాడ్, జూన్ 8: మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ గద్దల నాగరాజు బావమరిది కొండేటి రాజీవ్ అరుణల వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహానికి హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎల్లముల జగన్, వరికుప్పల రాము, ఎగ్గడి మురళి, సద్దుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగాలి

రాష్ట్ర గీత సహకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్

పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ఎర్రవరంలో సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులర్పిస్తున్న పల్లె రవికుమార్‌గౌడ్

కోదాడ రూరల్, జూన్ 8: సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ కులస్తులు సమాజసేవలో ముందుండాలని రాష్ట్ర గీత సహకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జైగౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూర మన్సూర్‌గౌడ్, బొడ్డు గోపాల్‌గౌడ్, వెన్నెం శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పెండెం వెంకట్రావ్, శ్రీను, అన్వేష్, నరేష్, నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మోతె, జూన్ 8: మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు ఆయన బీసీ కమిటీ హాల్‌కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లుగౌడ్, కంపాటి రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణ

మోతె, జూన్ 8: కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అనంతరం పాపన్న గౌడ్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవిగౌడ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

– మోతే మాజీ జడ్పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు

దుకాణాన్ని ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ సభ్యుడు పుల్లారావు

మోతె, జూన్ 8: యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని మోతే మాజీ జడ్పీటీసీ సభ్యుడు పందిల్లపల్లి పుల్లారావు సూచించారు. ఆదివారం మండలంలోని రావి పహాడ్ గ్రామంలో మేడేపల్లి రమేష్ ఏర్పాటు చేసిన నూతన సెలూన్ దుకాణానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధితో రాణించాలనే లక్ష్యంతో రాజీవ్ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని పదిమందికి ఉపాధి కల్పించే లక్ష్యంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పందిళ్లపల్లి వినేష్‌రావు, కాకి సురేందర్‌రెడ్డి, పొడపంగి యలమంచి, బత్తిని నరేష్, వీరమళ్ల సుధాకర్, కంపాటి దిలీప్, సైదులు, గోదాల బత్తిని సైదులు, గోపగాని శ్రీను, యర్రబోయిన లింగయ్య, మేడిపల్లి సత్యం, గోపగాని సత్యం, బాల ఉపేందర్, ఉప్పలి, దాసరి శ్రీను, కోడి గోపి, వీరస్వామి పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్యకల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జూన్ 8: మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నృసింహుడికి నిత్యకల్యాణాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థుల ఎంపిక

తిరుమలగిరి జూన్ 8: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థులు సోఫియా, సాయిప్రణీత్, క్రిష్, భాను ప్రకాశ్‌లు జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్స్‌పాల్ సంజీవ్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏడాదికి రూ. 12వేల చొప్పున 4ఏండ్లు స్కాలర్‌షిప్ అందుతుందని తెలిపారు. మండలంలో ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గీత కార్మికులకు బీమాపై అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

నూతనకల్, జూన్ 8: రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు అందిస్తున్న బీమాపై అవగాహన కల్పించాలని గౌడ జన హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో బీమా పొందేందుకు కావాల్సిన అర్హతలపై అవగాహన కల్పించాలన్నారు. గీత కార్మికులకు అవగాహన కల్పిస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు, మల్లయ్య, రామచంద్రు, ఉప్పలయ్య, శేఖర్, రమేష్, నాగలింగం, వీరేశ్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మోతె, జూన్ 8: గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలం పరిధిలోని రాఘవాపురం గ్రామంలో జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జెరిపోతుల కృష్ణ, తండ రమేష్, నోముల వెంకన్న, బట్టిపల్లి నాగమల్లయ్య, బోడ సైదులు, దుశర్ల ప్రకాశం, పాలకూరి రవి, కారింగుల జానయ్య, ములుగూరి నాగమల్లయ్య, కారింగుల సైదులు, బట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

పరామర్శిస్తున్న ఒంటెద్దు నరసింహారెడ్డి

మేళ్లచెర్వు, జూన్ 8: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పిక్కిలి కృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదివారం కృష్ణ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొన్న కృష్ణ ఆరోగ్య పరిస్థితిని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హరి లక్ష్మణ్‌కుమార్, పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి, శ్రీనివాస రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

ప్రశ్నించే కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కుట్రలు

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

సూర్యాపేటటౌన్, జూన్ 8: ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం స్థానిక రాధికా ఇన్ హోటల్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సీపీఐ సూర్యాపేట జిల్లా 4వ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులను లేకుండా చేయాలనేది కేంద్ర ప్రభుత్వ బహిరంగ రహస్యమని అన్నారు. చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, కేవీఎల్, బొమ్మగాని శ్రీనివాస్, అనంతుల మల్లీశ్వరి, ధూళిపాళ ధనుంజయనాయుడు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు దంతాల రాంబాబు, చామల అశోక్, నాయకులు పాల్గొన్నారు.

జవహర్‌లాల్ బాల కేంద్రం ఏర్పాటుకు కృషి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

విద్యార్థులతో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడ, జూన్ 8: కోదాడలో జవహర్ లాల్ బాల కేంద్రం ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రిషి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులకు డ్యాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావుతో కలిసి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భరత నాట్యం, పేరిణి నృత్యాలతో కోదాడ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్న డ్యాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రమీల మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ కోచ్‌లు ప్రవళిక, వర్షిణి పాల్గొన్నారు.

అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

సమ్మేళనంలో సాహితీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

సూర్యాపేటటౌన్, జూన్ 8: జిల్లా కేంద్రంలోని అర్వపల్లి మండలం తిమ్మాపురం జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు చెందిన 2003-2004 పూర్వ విద్యార్థులు శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో, జిల్లా కేంద్రంలోని సాహితీ పాఠశాలకు చెందిన 2005-2006 పూర్వ విద్యార్థులు స్టార్ హాల్‌లో పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం జెడ్పీ హెచ్ఎస్ ఉపాధ్యాయులు సీహెచ్.సోమయ్య, జి.సోమయ్య, వెంకటరెడ్డి, శ్రీనివాస్, కొమరెల్లి, ఆర్గనైజర్లు ప్రవీణ్, సుమన్, సురేష్, జ్యోతుల వెంకన్న, గిరిబాబు, మధు, ఎన్.శ్రీనివాస్, లక్ష్మి, సుస్మిత, కోటయ్య, లింగయ్య, సాహితీ పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, ఉపేందర్, శ్రీన, జానయ్య, కృష్ణ, ఎల్లయ్య, సురేష్, సైదులు, క్రాంతి, మాధవి, గిరిప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేశ్

నేరేడుచర్ల, జూన్ 8: ఈనెల 10, 11, 12 తేదీల్లో హుజూర్‌నగర్ పట్టణంలో జరగనున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ కోరారు. ఆదివారం స్థానిక అరిబండి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు, ప్రజా సంక్షేమాల అమలు, విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, మహిళా సమస్యలపై ఈ మూడురోజులు రాజకీయ శిక్షణ తరగతుల్లో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నీలా రామూర్తి, పాతూరి శ్రీను, సట్టు శ్రీను, గుర్రం యేసు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

తుంగతుర్తి: మాట్లాడుతున్న ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటనర్సమ్మ

నేరేడుచర్లలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య సాధ్యమని నేరేడుచర్ల జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో డిజిటల్ బోధన అందిస్తుందన్నారు. అంతేకాకుండా ఉచిత పుస్తకాలు, దుస్తులతో పాటు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. బడిబాటకు మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, రషీద్ ఖాన్, శౌరి, నరసింహారావు, జానయ్య ఉన్నారు.

తుంగతుర్తి, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటనర్సమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందుతుందన్నారు.కార్యక్రమంలోఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడీ అనిల్‌కుమార్, మిట్టగడుపుల విక్రం, కృష్ణ పాల్గొన్నారు.

జార్జి కృషి ఎనలేనిది

సంతాప సభలో మాట్లాడుతున్న రావెళ్ల

కోదాడ, జూన్ 8: బచ్చలకూరి జార్జి కృషి ఎనలేనిదని విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో ఏర్పాటు చేసిన హేతువాది బచ్చలకూరి జార్జి సంతాప సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాలు చేరేందుకు కృషిచేశారన్నారు. అలాగే రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని ఆయన సేవలను స్మరించారు. జార్జి మృతి సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి పందిరి రఘువరప్రసాద్, పొట్ట జగన్మోహన్‌రావు, విద్యాసాగర్, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మాగంటి గోపీనాథ్ మృతి బాధాకరం

నేరేడుచర్ల, జూన్ 8: జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. మాగంటి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నిత్యం ప్రజల్లో ఉండేవారన్నారు. ఆయన పేద ప్రజలకు ఎనలేని సేవ చేశారని, ఆయన మృతి సమాజానికి, పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

తిరుమలగిరి జూన్ 8: టాటాఏస్‌ను లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఫాతిమా పాఠశాల సమీపంలో టాటాఏస్‌ను లారీ వెనుక నుంచి బలంగా ఢ